## స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సమావేశం

రాజుపాళెం, ఏప్రిల్ 06, ప్రభాతవార్త:



మండల పరిధిలోని కొర్రపాడు, రాజుపాలెం, వెల్లాల గ్రామాలలో సోమవారం తాసిల్దార్ హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ రహదారి భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటపతి కొర్రపాడు, వెలవలి రాజుపాలెం, టంగుటూరు, పగిడాల, అరకట వేముల, వెల్లాల తదితర గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించి రైతుల అభిప్రాయంను తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం యొక్క నియమ నిబంధనలు రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ వేంపల్లిచాగలమర్రి నేషనల్ హైవే భూసేకరణ రెండో విడత 30 ఎకరాల 68 సెంట్లు అవసరమైనట్లు భూమిని కోల్పోయిన రైతులతో ముఖాముఖి మాట్లాడారు. మొదటి విడత భూ సేకరణలో రైతులకు ప్రభుత్వం ఇచ్చిన పరిహారంకు తక్కువ కాకుండా ప్రస్తుతం సరాసరి భూమి విలువ ఆధారంగా ఇంకా ధర పెంచే విధంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మనోహర్ రెడ్డి, నేషనల్ హైవే ఏ.ఈ సురేంద్రా రెడ్డి, హుస్సేన్ రెడ్డి మరియు రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.


# వైఎస్ఆర్ కడప వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

మంగళవారం 07 ఏప్రిల్ 2026


## వినతి పత్రాలను స్వీకరించిన తహసిల్దార్

దువ్వూరు, ఏప్రిల్ 06, ప్రభాతవార్త:

సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వినతి పత్రాలను తహసిల్దార్ సంజీవరెడ్డి స్వీకరించారు. వివిధ సమస్యలపై సుమారు 10 వినతి పత్రాలు వచ్చాయని, వాటిని సంబంధిత అధికారులకు పంపుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే వినతి పత్రాలను వెంటనే పరిష్కరించాలని, పరిష్కరించకపోతే ఎందుకు పరిష్కారం కాలేదో చూపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బారెడ్డి, ఏపీఓ లక్ష్మీ నారాయణ, ఏఈ సుబ్రహ్మణ్యం, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# జలధార కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించండి

భూగర్భ జలాల పెంపు ప్రధాన లక్ష్యంగా.. జలధార కార్యక్రమం... కార్యక్రమ నిర్వహణలో ఎంపీడిఓలు కీలక పాత్ర... జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి





కడప, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:

ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన "జలధార" కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మండల స్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్‌హాల్ నందు జిల్లాలో "జలధార" కార్యక్రమం నిర్వహణపై అన్ని మండలాల ఎంపీడీఓలు ఏపిఓలు, ఏపీడీ లతో సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షత న నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "జలధార" కార్యక్రమ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 6 నుంచి జూలై 14 వరకు కార్యక్రమం నిర్వహణ కలదన్నారు. ఏప్రిల్ 6 నుంచి 15 వరకు జలధార కార్యక్రమమునకు సంబంధించి పనుల గుర్తింపు, ఏప్రిల్ 16 నుండి ఏప్రిల్ 20 వరకు అందుకు సంబంధించిన పనుల మంజూరు,ఏప్రిల్ 21 నుండి జూలై 9 వరకు పనుల పురోగతి, జూలై 10 నుండి జూలై 14 వరకు దీని మీద పూర్తిస్థాయిలో రిపోర్టింగ్ చేయడం జరుగుతుందని, ప్రధానంగా భూగర్భ జలాల పెంపు, నీటి భద్రత, ప్రధాన అంశంగా కార్యక్రమం జరుగుతుందన్నారు. ఎమ్ఐ ట్యాంకులు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, ఫీడర్ ఛానల్ ల పునరుద్ధరణ,చెరువుల ఆక్రమణలను తొలగించి బౌండరీ ఫినిషింగ్ వేయడం, చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టడం ద్వారా నీటి నిలువ సామర్థ్యం పెంచడం, రైతు పొలాలలో ఫారం ఫండ్స్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రతి నీటి బొట్టును కాపాడుకునేందుకు అవకాశం ఉంటుందని ఆ దిశగా ఎంపీడీఓలు, ఏపీఓలు ఏపీడీలు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. గ్రామాల వారీగా సగటున వర్షపాతం, దాని వినియోగం సంబంధిత అంశాలపై గ్రామస్థాయిలో ఆగ్రామానికి సంబంధించిన మ్యాప్ ఆధారంగా ఆ గ్రామంలో ఉన్న సాగునీటి సంఘాలు, రైతులు,స్వచ్ఛంద సంస్థలకు అవగాహన పెంచడం, విలేజ్ వాటర్ ఆడిట్ రిపోర్ట్ కూడా వివరించాలన్నారు.ఆ గ్రామంలో పండించే పంటలను బట్టి ప్రస్తుతం నీటి వాడకం లకు సంబంధించిన అంశాన్ని కూడా గ్రామాల్లో వివరించే కార్యక్రమాన్ని 3 రోజుల్లో పూర్తి చేయాలన్నారు ఇలా గ్రామాల వారీగా ప్రణాళికలను రూపొందించి పనులను గుర్తించి ఆ పనులను,ప్రారంభించి పూర్తి చేసి వంద రోజుల్లో చివరి ఐదు రోజులు అందుకు సంబంధించిన రిపోర్టింగ్‌ను పరిశీలించడం ద్వారా జలధార కార్యక్రమాన్ని విజయవంతంగా జిల్లాలో నిర్వహించ వచ్చునన్నారు. ఈ దిశగా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలో విజయ వంతం చేయడంలో ఎంపీడిఓలు కీలకపాత్ర పోషించనున్నారని తెలిపారు. ఎమ్ఐ ట్యాంకులుతో పాటు గ్రామాలలో గల నీటి కుంటలను గుర్తించాలని, ప్రతి బోర్వెల్ వద్ద బోర్ వాటర్ రీఛార్జ్ అయ్యేలా అందుకు సంబంధించి స్ట్రక్చర్ ఏర్పాటు చేయాలన్నారు. నీటి నిల్వతో పాటు తక్కువ నీటితో ఎక్కువ పంటలను పండించే బిందు, తుంపర్ల సేద్య పరికరాల వాడకంపై కూడా రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో లేబర్ మొబిలైజేషన్ పై అధికారులు దృష్టి పెట్టాలని లేబల్ మొబిలైజేషన్ తక్కువగా ఉన్న మండలాలు పురోగతి చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి ఆదిశేషారెడ్డి,జడ్పీ సి ఈ ఓ రామ చంద్రా రెడ్డి, గ్రౌండ్ వాటర్ డి డి మురళి, ఇరిగేషన్ ఎస్ సి రవి, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అధిక ఉష్ణోగ్రతలతో అప్రమత్తం

జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



కడప,ఏప్రిల్ 06 ప్రభాతవార్త:

అధిక ఉష్ణోగ్రతలు మరియు వేడి గాలుల ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సూచించారు. సోమవారం జిల్లా సచివాలయంలోని సభా భవన్ నందు కలెక్టర్, జేసి డా.నిధి మీనాతో కలసి వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వడదెబ్బ నివారణకు సంబంధించిన అవగాహన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల వేడి గాలుల ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. వడదెబ్బ నుండి రక్షణ పొందేందుకు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా నీరు,పండ్ల రసాలు, కొబ్బరి నీరు, మజ్జిగ వంటి ద్రవ పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. బయటకు వెళ్లే కార్మికులు,డ్రైవర్లు వంటి వారు టోపీలు ధరించడం ద్వారా తమను రక్షించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ మల్లికార్జునుడు, ఇంచార్జ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ ప్రవీణ్, డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ హిమ దేవి, ఆర్.బి.ఎస్.కే మరియు ఎన్.సి.డి ఆఫీసర్ డాక్టర్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమ ప్రభుత్వ ధ్యేయం

: టిడిపి ఇన్చార్జి రితీష్ రెడ్డి



బద్వేల్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :

రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సేవిస్తున్నారని బద్వేల్ టిడిపి ఇన్చార్జి రితీష్ రెడ్డి తెలిపారు.బద్వేల్ నియోజకవర్గంలో 90 రోజుల "జల యజ్ఞం" కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బద్వేల్ నియోజకవర్గంలో "నీటి భద్రత సాగు నీటి సంఘాల బాధ్యత" కార్యక్రమాన్ని నియోజకవర్గ ఇన్చార్జ్ కె. రితేష్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వచ్చే 90 రోజుల్లో చెరువుల పునరుద్ధరణ, పూడికతీత మరియు భూగర్భ జలాల పెంపుదల లక్ష్యంగా యుద్ధప్రతిపాదికన పనులు చేపడతామని తెలిపారు.పక్కా ప్రణాళిక ప్రకారం10 రోజుల్లో పనుల గుర్తింపు, 5 రోజుల్లో నిధుల మంజూరు అయ్యేలా చేస్తామన్నారు.మరియు 70 రోజుల్లో పనుల అమలు పూర్తి చేసి. అధికారులు మరియు రైతులతో కలిసి స్వయంగా చెరువులను సందర్శించి, సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తామన్నారు, సాగునీటి కష్టాలను తొలగించి, ప్రతి ఎకరాకు నీరు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రితేష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చంద్రమోహన్, ఎల్.ఎస్.బి డ్యామ్ ఛైర్మన్ ఈగ వెంకటరమణారెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ సుప్రజా, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు సీతా వెంకటసుబ్బయ్య, ఆయకట్టు ఛైర్మన్ భూమిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, పోరుమామిళ్ల టౌన్ సర్పంచ్ యనమల సుధాకర్ అట్లూరు మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి, గోపవరం మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,బద్వేల్ మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగల్రెడ్డి బద్వేల్ మండలం పార్టీ అధ్యక్షుడు బసిరెడ్డి రవీంద్రారెడ్డి మరియు ఇతర నేతలు పాల్గొన్నారు.



# ఒంటిమిటి శ్రీరామ ఎత్తిపోతల పథకానికి నిధులు

- భక్తుల కోసం 17 కోట్లతో ఒంటిమిట్టలో 100 గదుల కాటేజీ
- అందరి కృషితోనే శ్రీరామ బ్రహ్మోత్సవాలు దిగ్విజయం
- టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు



విలేకరులతో మాట్లాడుతున్న టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు

రాజంపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అధికారిక లాంచనాలతో ఒంటిమిట్టలో నిర్వహించే శ్రీరామ బ్రహ్మోత్సవాలు, సీతారాముల కళ్యాణం అందరి కృషితోనే దిగ్విజయంగా జరిగాయని రాజంపేట టిడిపి అసెంబ్లీ ఇంచార్జ్ జగన్మోహన్రాజు పేర్కొన్నారు. లోక కళ్యాణం కోసం నిర్వహించిన సీతారాముల కళ్యాణం నభూతో నభవిష్యత్ అన్న చందంగా జరిగిందని కొనియాడారు. టిటిడి,జిల్లా అధికార యంత్రాంగం, ప్రజల సహకారం, మీడియా కూడా తమ వంతు పాత్ర పోషించి బ్రహ్మోత్సవాలు విజయవంతమయ్యేలా పూర్తి కృషి చేశారని పేర్కొన్నారు. ఒంటిమిట్టలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒంటిమిట్ట మండల రైతాంగానికి వరప్రసాదిని అయిన ఒంటిమిట్ట మూడు శ్రీరామ ఎత్తిపోతల పథకం 12 కోట్లతో పూర్తి చేసేందుకు నిధులు మంజూరు అయినట్లు వెల్లడించారు. మూడు నెలల్లో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. అలాగే ఒంటిమిట్టలో శ్రీరామ దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం 100 గదులతో రెస్ట్ హౌస్ నిర్మాణానికి టిటిడి 17 కోట్ల తో టెండర్లు పిలిచిందని పేర్కొన్నారు. అలాగే 20 కోట్లతో ఒంటిమిట్ట చెరువులో జాంబవంతుని విగ్రహంతో పాటు శ్రీరాముని విగ్రహం కూడా ఏర్పాటు చేసే విషయం సీఎం చర్చించారన్నారు. త్వరలోనే ఈ పనులకు కూడా తుది రూపం లభిస్తుందని వెల్లడించారు. భవిష్యత్తులో ఒంటిమిట్ట మహా పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేసేలా ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు, కార్యచరణ సిద్ధం చేయాలని ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.

### భక్తుల కోసం 17 కోట్లతో 100 గదుల కాటేజీ నిర్మాణం

గ్రీన్ ఫీల్డ్ హైవే జాతీయ రహదారి నుంచి ఒంటిమిట్టకు అనుసంధానించేలా ఫ్లైఓవర్ నిర్మాణాన్ని, కనెక్టివిటి చేయాలని సీఎం ఆదేశించారన్నారు. రానున్న రోజుల్లో ఒంటిమిట్టను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు సీఎం కంకణ బద్ధులై ఉన్నారని తెలిపారు. ప్రధానంగా ఆధ్యాత్మిక నగరంగా ఎకనమిక్ జోన్ గా ఒంటిమిట్ట అభివృద్ధి చేసి ఇక్కడ ఉపాధి అవకాశాలు మెరుగు పరచాలని సీఎం ప్రధానంగా ఆలోచిస్తున్నారు అన్నారు. ఒంటిమిట్ట చేనేత క్లస్టర్ అభివృద్ధితోపాటు గల్ఫ్ దేశాలకు వెళ్లకుండా ఇక్కడే ఉపాధి చూసేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారన్నారు. రాష్ట్ర ప్రజలకు శ్రీరాముని చల్లని దీవెనలు అన్ని విధాల ఉండడం వల్లే శ్రీరాముని బ్రహ్మోత్సవాలు రాష్ట్ర ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహించగలిగిందన్నారు. రానున్న రోజుల్లో ఒంటిమిట్ట ఖ్యాతి విశ్వవ్యాప్తం చేసేందుకు ఒక బ్రాండ్ ఇమేజ్ కలిగించేలా అభివృద్ధి జరుగుతుందన్నారు. సమావేశంలో మండల కమిటీ అధ్యక్షుడు నరసింహా రెడ్డి, బెబ్బులి రాయుడు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలి

కడప,ఏప్రిల్ 06 ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వారితో పాటు జాయింట్ కలెక్టర్ డా.నిధి మీనా, డి ఆర్ ఓ మల్లికార్జున వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తోందన్నారు. ఈవేదిక ద్వారా అంతే అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని, అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలనుపరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. పిజిఆర్ఎస్‌లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలని, జిల్లా అధికారులకు అందిన అర్జీలను పరిష్కరించేందుకు సమయం కేటాయించి సమీక్ష చేయాలన్నారు. అలాగే అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లేకుండా చూడాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.





### నియమాలు ఉల్లంఘిస్తే

# కఠిన చర్యలు తప్పవు

ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ కౌన్సిలింగ్ లో హెచ్చరించిన సి.ఐ శాంతి లాల్

పులివెందుల, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :

కడప జిల్లా ఎస్పీ ఆదేశాలు, పులివెందుల డీఎస్పీ ఉత్తర్వుల మేరకు పట్టణంలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ సీఐ శాంతి లాల్ అవగాహన కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా సి.ఐ శాంతిలాల్ మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లు తమ వాహనాల ముందు భాగంలో ప్రయాణికులు లేదా విద్యార్థులను కూర్చోబెట్ట రాదని స్పష్టం చేశారు. అలాగే ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, పరిమితికి మించి ప్రయాణి కులను ఎక్కించరాద ని సూచించారు.అదేవిధంగా ప్రతి డ్రైవర్ తప్పనిసరిగా లైసెన్స్, ఇన్సూరెన్స్ మరియు వాహనానికి సంబంధించిన అన్ని రికార్డులు కలిగి ఉండాలని తెలిపారు. నియమాలను పాటించని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు.ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొని ట్రాఫిక్ నియమాలపై అవగాహన పొందారు.



ఆటో డ్రైవర్లకు సూచనలు చేస్తున్న ట్రాఫిక్ సీఐ శాంతి లాల్

## కరుణాలయం ఆశ్రమానికి సరుకులు వితరణ



ముద్దనూరు, ఏప్రిల్ 06, ప్రభాతవార్త:
జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న 98 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం నాడు కోడిగాండ్లపల్లె సమీపంలో ఉన్న ఏసు కరుణాలయం అనాథాశ్రమానికి నిత్యావసర సరుకులు వితరణ చేశారు. ఈస్టర్ పండగ సందర్భంగా ముద్దనూరు ఎల్ ఎమ్ కాంపౌండ్ నివాసి ఎక్స్ ఆర్మీ జవాన్ పూర్వ విద్యార్థి పట్నం విజయ్ కుమార్ ఆధ్వర్యంలో స్నేహితులతో రూ.10వేలు నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో ఇందిర్లి ఆశ్రమ నిర్వాహకులు దివ్య,స్నేహితులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

ఎక్సైజ్ సీఐ రాజశేఖర్



సిద్ధవటం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త
ఎక్సైజ్ పరిధిలోని సిద్ధవటం, అట్లూరు, ఒంటిమిట్ట మండలాల్లో బెల్ట్ షాపులు, మాదక ద్రవ్యాలు విక్రయిస్తే కఠినమైన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ హెచ్చరించారు ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రమైన సిద్ధవటం లోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ అట్లూరు, సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాల్లో గంజాయి ఇతర మాదక ద్రవ్యాలు బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు, రాత్రి వేళల్లో కొన్ని గ్రామాలలో మాదక ద్రవ్యాలపై అవగాహన నిర్వహించామని మాదక ద్రవ్యాలు, బెల్ట్ షాపులు నిర్వహించిన 118 మంది వ్యక్తులపైన కేసులు నమోదు చేశామని తెలిపారు బెల్ట్ షాపులు, గంజాయి విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## మన ఊరు-మన జెండా"తో బీజేపీ సంబరాలు




నందలూరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:
భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం "మన ఊరు-మన జెండా" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ పంచాయతీ కార్యాలయం వద్ద పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు చుక్క శ్రీనివాసులు, సీనియర్ నాయకులు హిమగిరి నాథ్ యాదవ్, ఆదినారాయణతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే కూటమి భాగస్వామ్యంగా తెలుగు దేశం పార్టీ నాయకులు అమీర్, జనసేన పార్టీ నాయకులు ఆకుల చలపతి హాజరయ్యారు.

## చైన్ స్నాచింగ్ మహిళ అరెస్ట్

సిద్ధవటం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త
చైన్ స్నాచింగ్ చోరీకి పాల్పడ్డ తమిళ మహిళను అరెస్టు చేశామని ఎస్ఐ హారిక తెలిపారు ఈ సందర్భంగా ఆమె మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ స్టేషన్లో సోమవారం మాట్లాడుతూ ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలు సందర్భంగా బద్వేలు గ్రామానికి చెందిన రామసుబ్బమ్మ రామ సుబ్బారెడ్డి అనే దంపతులు సీతారాముల కళ్యాణం తిలకించి తిరుగు ప్రయాణంలో ఏప్రిల్ 2 న భాకరాపేటలో తన సొంత గ్రామమైన బద్వేల్ కు వెళ్లడానికి బస్సు ఎక్కుతుండగా రామ సుబ్బమ్మ మెడలో ఉన్న 20 , గ్రాములు బంగారు చైను చోరీకి గురైనట్లు రామసుబ్బమ్మ ఫిర్యాదు చేయడంతో భాకరాపేట కూడలిలో4 తేదీన ఒక మహిళ అటు ఇటు తిరుగుతుండగా అదుపులోకి తీసుకొని విచారించగా ఆమె బ్యాగులో ఒక కట్టరు, 20 గ్రాముల బంగారు స్వాధీనం చేసుకున్నామని తమిళనాడు రాష్ట్రానికి చెందిన రాజేశ్వరి, అలియాస్, మునియమ్మ గా గుర్తించామని పట్టుబడ్డ బంగారు విలువ 3 లక్షల పైబడి ఉంటుందని పట్టుబడ్డ మహిళాపై తమిళనాడు రాష్ట్రంలో వివిధ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు అయినట్లు విచారణలో తేలిందని రామసుబ్బమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నామని ఎస్సై హారిక తెలిపారు.

## ఉపాధి హామీ పరిరక్షణ
## పాదయాత్ర జయప్రదం చేయండి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు,




మైదుకూరు, ఏప్రిల్ 06, ప్రభాతవార్త:
మైదుకూరు పట్టణంలో సిపిఐ మరియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరుగు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షణకై జరుగు పాదయాత్ర పోస్టర్లు సిపిఐ ఆధ్వర్యంలో విడుదల చేయటం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, విబిజి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో ఏప్రిల్ 10 వ తేది నుండి 12 వ తేదీ వరకు అనంతపురం నుండి బండ్లపల్లి వరకు జరుగుతున్న పాదయాత్ర జయప్రదం చేయాలని కోరారు.12వ తేదీ ముగింపు బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శులు పల్లా వెంకటరెడ్డి అన్ని రాజా తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్రలో సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ కె.రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య తో పాటు రాష్ట్ర ప్రజా సంఘాల నాయకులు పాల్గొంటారు. పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ మైదుకూరు నియోజకవర్గం కార్యదర్శి షావలి, ఏరియా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సుబ్బరాయుడు, బాలసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద మృతి

కలసపాడు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:
మండలంలోని పుల్లారెడ్డిపల్లె గ్రామంలో ఓ మహిళ మృతి అనుమానాస్పదంగా మారింది. గ్రామానికి చెందిన యంబడి శ్యామల (47) అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా శుక్రవారం మృతి చెందినట్లు సమాచారం అయితే ఆమె మృతి పరిస్థితులపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామస్తుల సమాచారం మేరకు, మృతికి ముందు రోజు రాత్రి ఇంట్లో భార్యా భర్తలకు గొడవ జరిగినట్లు తెలిసింది. మరుసటి రోజు ఉదయం ఆమె మంచం లో నుంచి లేవకపోవడంతో ఉలుకు పలుకు లేకపోవడంతో స్పందించకపోవడంతో బంధువులు వచ్చి మృతి చెందినట్లు నిర్ధారించి అదే రోజు అంత్యక్రియలు నిర్వహించినట్లు సమాచారం. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలుసుకోవాలని, శ్యామల మృతి ఎలా జరిగిందో విచారణ చేయాలని పుల్లారెడ్డిపల్లె వీఆర్ఓ గాలి వెంకట సుబ్బమ్మ కలసపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కలసపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మంగళవారం పూడ్చిన స్థలంలో పోస్ట్ మార్టం నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# గ్యాస్ మాఫియా

నివాసాల మధ్య పేలుడు ముప్పు

నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు



ముద్దనూరు, ఏప్రిల్ 06, ప్రభాతవార్త:
ప్రభుత్వ సబ్సిడీని అడ్డగోలుగా నొక్కేస్తూ, సామాన్యుడి వంటగ్యాస్‌ను బ్లాక్ మార్కెట్‌కు మళ్లిస్తున్న గ్యాస్ రాబందుల ఆగడాలు మిన్నంటుతున్నాయి. పట్టణం నుండి పులివెందుల వెళ్లే ప్రధాన రహదారిపై ఒక షాపు కేంద్రంగా సాగుతున్న ఈ అక్రమ దందా ఇప్పుడు స్థానికుల పాలిట మృత్యుపాశంలా మారింది. నిరుపేదలకు అందాల్సిన గృహ అవసరాల సిలిండర్లను అక్రమంగా నిల్వ చేసి, వాటిని కటింగ్ మరియు వెల్డింగ్ పనుల కోసం కమర్షియల్ సిలిండర్ వాడాల్సి ఉండగా ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్న సిలిండర్లను తరలిస్తున్నారు. ముఖ్యంగా అమాయక వలస కూలీలను టార్గెట్ చేస్తూ, ఒక్కో కిలో గ్యాస్‌ను ఏకంగా రూ. 200 కి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఒక పక్క గ్యాస్ ధరల భారంతో సామాన్యులు అల్లాడుతుంటే, మరోపక్క ఇలా బహిరంగంగా బ్లాక్ మార్కెట్ దందా సాగడం చూస్తుంటే ఇక్కడ చట్టం ఉందా? లేదా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్న షాపు నివాస గృహాల మధ్య ఉండటం అత్యంత ప్రమాదకరం అని గుస గుసలు వినిపిస్తున్నాయి.
ఎటువంటి అనుమతులు లేకుండా, కనీస భద్రతా ప్రమాణాలు పాటించకుండా సిలిండర్ల నుండి గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తుండటంతో చుట్టుపక్కల ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్నారు. ఏదైనా చిన్న పొరపాటు జరిగితే ఆ ప్రాంతమంతా అగ్నిగుండంలా మారే ప్రమాదం ఉంది. పగలు, రాత్రి తేడా లేకుండా యథేచ్ఛగా గ్యాస్ మళ్లింపు జరుగుతున్నా, పౌర సరఫరాల శాఖ అధికారులు కానీ, స్థానిక యంత్రాంగం కానీ అటువైపు చూడకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటి? అని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ అక్రమ దందాను తక్షణమే అరికట్టకపోతే, భవిష్యత్తులో జరిగే పెను ప్రమాదాలకు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని అని స్థానికులు అంటున్నారు. ఈ షాపుపై దాడులు చేసి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# పులివెందులలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

బూత్ స్థాయిలో జెండా ఆవిష్కరణలు... కార్యకర్తల్లో ఉత్సాహం..

పులివెందుల, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :
నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు బూత్ స్థాయిలలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని బీజేపీ సిద్ధాంతాలు, దేశాభివృద్ధి పట్ల పార్టీ కట్టుబాటును గుర్తుచేసుకున్నారు. పులివెందుల మండల అధ్యక్షులు వై. నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శశి భూషణ్ రెడ్డి మాట్లాడుతూ, బీజేపీ దేశ సేవలో, ప్రజల సంక్షేమంలో ఎల్లప్పుడూ ముందుం టుందని, ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ భాను ప్రకాష్ కూడా కార్యక్రమంలో పాల్గొని, పార్టీ స్థాపన దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్, ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు కోడి మూర్తి శ్రీరాములు, లక్ష్మయ్య, విజయలక్ష్మి పలువురు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరణ చేస్తున్న శశి భూషణ్ రెడ్డి

# 6వ రోజుకు చేరిన మున్సిపల్ కార్మికుని ఆమరణ దీక్ష

కలెక్టర్, ఎమ్మెల్యే వివరణ అడగడంతో స్పందించిన కమిషనర్

కార్మికులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేసిన వన్ టౌన్ సిఐ, కమిషనర్

ప్రొద్దుటూరు ఏప్రిల్ 6 ప్రభాతవార్త
గత ఆరు రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న మున్సిపల్ కార్మికులు వెంకటేశ్వర్లు భాస్కర్ల ఆరోగ్యం క్షీణించడంతో ఈ విషయం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డిలు మున్సిపల్ కమిషనర్‌ను దీక్షా శిబిరం వద్దకు వెళ్లి కార్మికులను కలిసి దీక్షను విరమింపజేయాలని చెప్పడంతో వన్టౌన్ సిఐ కొండారెడ్డి మరియు మున్సిపల్ కమిషనర్ ఎట్టకేలకు సోమవారం మున్సిపల్ కార్మికులు చేస్తున్న ఆమరణ దీక్షను స్పష్టమైన హామీతో విరమింప చేశారు. ఈ సందర్భంగా సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారుల ఆదేశాలతో కార్మికులు అడ్మినిస్ట్రేటివ్ రూల్ ప్రొసీడింగ్స్ ప్రకారం పనిచేస్తారని తెలిపారు. అధికారులు అనాలోచితంగా తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే వారి తప్పులకు వారే బాధ్యులు అవుతారని, వారిని వదిలిపెట్టి వారి మౌఖిక ఆదేశానుసారం పనిచేసిన కార్మికులపై చర్యలు తీసుకోవడం సబబు కాదని ఇలా ఉన్నతాధికారులు చేస్తే, కార్మికులు ప్రతి పనికి అధికారుల నుండి రాతపూర్వకంగా ఆదేశాలు ఇవ్వమని అడగవలసి వస్తుందని ఇది పరిపాలన సౌలభ్యానికి ఆటంకాలు కలిగిస్తుందన్నారు. ప్రొద్దుటూరు మున్సిపల్ అధికారి నాగేంద్ర మౌఖిక ఆదేశాలతోనే ఔట్సోర్సింగ్ కార్మికుడు వెంకటేశ్వర్లు పనిచేశారని, తప్పు చేశారని చెబుతున్న మున్సిపల్ అధికారి నాగరాజు కు ఇప్పటికే జిల్లా ఉన్నతా అధికారులు చర్యలు తీసుకున్నారని, కొద్ది రోజులు పోతే వారు మళ్ళీ విధులలోనికి వస్తారని వారికి జీతము కూడా వస్తుందని కానీ అవుట్సోర్సింగ్ ఉద్యోగి పరిస్థితి అది కాదని అన్నారు. మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి మాట్లాడుతూ కలెక్టర్, ఎమ్మెల్యే కార్మికుని తొలగింపు పై వివరణ అడిగారని, రెండు రోజుల్లో ఎంక్వైరీ రిపోర్టు పూర్తి చేసి పంపిస్తామని, ఔట్సోర్సింగ్ కార్మికుని తిరిగి విధుల్లోకి తీసుకోవటానికి కృషి చేస్తామని తెలిపారు. అధికారులు, కార్మికులు కలిసి విధులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. 20 రోజులుగా కార్మికులు చేస్తున్న రిలే నిరాహార దీక్షల శిబిరాన్ని సందర్శించిన మున్సిపల్ కమిషనర్ నిర్దిష్టమైన హామీ కార్మికులకు ఇచ్చి, నిరవధిక నిరాహార దీక్షలను నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కే.సత్యనారాయణ, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ , సిఐటియు నాయకులు విజయ్ కుమార్, సల్మాన్, చంటి, ఇంజనీరింగ్ సెక్షన్ యూనియన్ కార్యదర్శి గంగాధర్ రెడ్డి, కోశాధికారి బీటెక్ శివ,వెంకటేష్, జాషువా తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలి : ఐశ్వర్య

ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:
నేటి సమాజంలో ప్రతి రోజు ఎక్కడో ఒక చోట సైబర్ నేరాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని దీనిపై అవగాహన పెంపొందించుకోవాలని స్థానిక సచివాలయ కార్యదర్శి ఎల్.ఐశ్వర్య పిలుపునిచ్చారు. హెల్త్ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం ఉప్పరపల్లి గ్రామంలో భారతీయ రిజర్వు బ్యాంక్ వారి సహకారంతో నిర్వహించిన డిపాజిటర్ల ఎడ్యుకేషన్ అవేర్‌నెస్ ప్రోగ్రామంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. సైబర్ నేరాల పట్ల అవగాహన పెంపొందించుకొని అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు అడిగే ఓటీపీలకు సమాధానం ఇవ్వరాదని అనవసరమైన లింకుల మీద క్లిక్ చేయరాదని ఆమె హెచ్చరించారు. స్థానిక సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అధికారిణి బి.మంజుల మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తులకు ఆధారం ఏటీఎం కార్డు నెంబర్లు చెప్పకూడదని సూచించారు. హెడ్ అధ్యక్షులు కృష్ణ యాదవ్ మాట్లాడుతూ సైబర్ నేరాలకు అడ్డుకట్ట 1930 టోల్‌ఫ్రీకి తెలపాలన్నారు. సైబర్ నేరాల పట్ల తమతో పాటు తమ చుట్టుపక్కల వారికి చైతన్యం కల్పించాలని ఆయనసూచించారు. ప్రోగ్రాం కోఆర్డినేర్ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ బ్యాంకు యొక్క లావాదేవీలు విధులు విధానాలపై సంపూర్ణంగా ప్రజలకు అవగాహన కల్పించారు. బ్రోచర్లు, కరపత్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని అవగాహన పెంపొందించుకోవాన్నారు. ఈ సందర్భంగా రాటా కళాబృందం వారు పాటల ద్వారా ఇంద్రజాలం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం

వీరపునాయునిపల్లి ఏప్రిల్ 06, ప్రభాతవార్త :
బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ రోజు ఉదయం బిజెపి మండల అధ్యక్షులు గంగినేని తులసినాయుడు గారి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ జెండాను ఎగురవేయడం జరిగింది.ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధిగా జిల్లా అధికార ప్రతినిధి పాలెం సురేష్ కుమార్ రెడ్డి గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి పార్టీ ఎంతో అభివృద్ధిని సాధించిందని తెలిపారు దేశాన్ని అభివృద్ధి దిశలో నడిపిస్తున్నారని తెలిపారు. అలాగే మండల వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్, చంద్రశేఖర్ రెడ్డి,,బీజేపీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజవంతం చేయటం జరిగింది.



## ప్రాంతీయ సమస్యలు, ప్రభుత్వ సేవలపై...

వేంపల్లె ఏప్రిల్ 06 (ప్రభాత వార్త)
వేంపల్లె మండలం తహసీల్దార్ మోహన్ కృష్ణను సోమవారం జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి సన్మానించారు. అనంతరం స్వీట్లు అందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీలో ప్రాంతీయ సమస్యలు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలపై చర్చించారు.



ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. అనంతరం తహసీల్దార్ మోహన్ కృష్ణ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నారని తెలిపారు.

# పరిశుభ్రతా చర్యలు పాటించాలి

దువ్వూరు, ఏప్రిల్ 06, ప్రభాతవార్త:
ప్రజలు తమ ఇంటి ఆవరణలోనూ, వీధుల్లోనూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రత చర్యలు చేపట్టాలని ఆరోగ్య విస్తరణా అధికారి రాజగోపాల్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో దోమల పెరుగుదల నివారణ చర్యలు వాటి ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధుల లక్షణాలు, నివారణ పద్ధతుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ దోమ పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం గ్రామస్తులందరూ కలిసి నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను పరిశుభ్రం చేసుకోవాలని అప్పుడే దోమలు రావు అన్నారు. వ్యాధులు రాకుండా ఉంటే ప్రజలు సుఖంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది జనార్దన్ రావు, రవికుమార్, సౌభాగ్య, అరుణ తదితరులు పాల్గొన్నారు.



## సమాజంలోని మంచి చెడులను తెలియజేసేది మహాభారతం



గాలివీడులో మహాభారతంలోని హరికథను ప్రారంభిస్తున్న డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

గాలివీడు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త.
సమాజంలోని మంచి చెడులను తెలియజేసే వృత్తులను మంచి మార్గంలో నడిపించేదే మహాభారతం అని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని నూలువీడు పంచాయతీ శ్రీ సరస్వతి స్కూల్ ఎదురుగా ఏర్పాటుచేసిన మహాభారత హరికథను ప్రారంభించారు. వేలూరు కి చెందిన హరికథ కళాకారుని సప్తా భారతి వినోదాత్మకంగా ప్రజలకు ఆకర్షణీయంగా హరికథను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందినప్పటికీ మహాభారతం పట్ల ప్రజలకు ఎనలేని అభిమానం కలదని తెలిపారు. మహాభారతం 18 రోజులు ఏర్పాటు చేయడం వల్ల ఆ ప్రాంతం పాడిపంటలతో సమృద్ధిగా ఉంటుందని పేర్కొన్నారు. అన్ని కథలలో కల మహాభారతం చాలా అద్భుతమైనది అందులో మనుషులకు అవసరమైన అన్ని విషయాలు ఉన్నాయని తెలిపారు.

## హోటళ్ళలో ప్లాస్టిక్‌ను నివారించాలి

కమిషనర్, ఫుడ్ సేఫ్టీ అధికారులు



హోటల్స్ తనిఖీ చేస్తున్న దృశ్యం

మదనపల్లె, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:
పట్టణంలోని హోటళ్ళలో ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని పూర్తిగా నివారించాలని మున్సిపల్ కమిషనర్ ప్రమీల, ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రవీణ్‌కుమార్, డాక్టర్ షమీంబాషాలు తెలిపారు. సోమవారం పట్టణంలోని పలు హోటళ్ళను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇడ్లీ పాత్రలపై ఉపయోగించే ప్లాస్టిక్ కవర్లు వాడరాదని, ఇడ్లీ, దోసలు, ఆహార పదార్థాలు వాడే ప్లేట్లలో ప్లాస్టిక్ కవర్లు బదులు అరిటాకులు వాడాలని హోటళ్ళ యజమానులకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడితే హోటల్స్ యజమానులపై కఠిన చర్యలతో పాటు అపరాద రుసుం, హోటల్‌ను మూసివేయడం జరుగుతుందన్నారు. హోటళ్ళలో ఆహార పదార్థాలు తాజాగా ఉండాలన్నారు. అధిక ధరలకు ఆహార పదార్థాలు విక్రయించినా చర్యలు తప్పవు అన్నారు. వినియోగదారులు నుంచి హోటల్స్‌పై ఫిర్యాదులు చేస్తే తక్షణం స్పందించి తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ వెంకట సుబ్బయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈత భలే సరదా...
## విద్యార్థులు జాగ్రత్తగా ఉండండి


నిమ్మనపల్లి ఏప్రిల్ 6 ప్రభాతవార్త
నిమ్మనపల్లి మండల ప్రజలకు ముఖ్య సూచన వేసవికాలం ప్రారంభం అయింది కనుక పిల్లలు ఈత నేర్చుకొనుటకు మరియు ఈతకని బావులు, చెరువులు, కుంటలు వద్దకు వెళుతూ ఉంటారు. తల్లిదండ్రులు గమనించాలి పిల్లలకు వాటి లోతు ఎంత ఉందో తెలియదు వాటిలో ఏమున్నాయో తెలియదు. కనుక పెద్దల పర్యవేక్షణలోనే జాగ్రత్తగా నేర్పించాలి. అదేవిధంగా ఈమధ్యకాలంలో చింతకాయలు కోయడానికి అని చింతమానులు ఎక్కి ప్రమాదవశాత్తూ క్రింద పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. కనుక తగు జాగ్రత్తలు తీసుకోవాలెను. రోడ్డు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. కనుక హెల్మెట్ వాడవలెను.

# 10 న మెగా జాబ్ మేళా

పీలేరు ఏప్రిల్ 6 ప్రభాతవార్త:
నియోజకవర్గంలోని కలికిరిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని జిల్లా నైపుణ్యాభి వృద్ధి అధికారి దాసరి నాగార్జున ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం 10 ఏప్రిల్ 2026న శ్రీనివాస జూనియర్ డిగ్రీ కాలేజ్, కలికిరి లో నిర్వహించబడుతుంది. ఈ మెగా జాబ్ మేళాలో 10కంటే ఎక్కువ ప్రముఖ కంపెనీలు పాల్గొననున్నాయి. సుమారు 500కు పైగా ఉద్యోగ ఖాళీలు అందు బాటులో ఉన్నాయి. పదవ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ మరియు ఇతర అర్హతలు కలిగిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరడమైనది. ఈ కార్యక్రమానికి పీలేరు నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే శ్రీ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. అభ్యర్థులు తమ రెజ్యూమే, ఆధార్ కార్డ్, విద్యార్హత సర్టిఫికెట్లు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలుతో పాటు సమయానికి హాజరుకావాలి. నమోదు ప్రక్రియ కార్యక్రమ స్థలంలోనే నిర్వహించబడుతుంది. ఎంపిక ప్రక్రియలో పాల్గొని తక్షణమే ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉంటుంది. జిల్లాలోని నిరుద్యోగ యువత, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ భవిష్యత్తుకు బాటలు వేయాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి కార్యాలయం విజ్ఞప్తి చేస్తోంది.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు:
భరత్ శంకర్ 6301612761,సుజాత 9177143181,శ్రీనివాసులురెడ్డి 7799587687,ప్లేస్మెంట్ ఆఫీసర్ వెంకటేశ్ 8897776368, దాసరి నాగార్జున

## ఇంటింటా కార్యక్రమాన్ని నిర్వహించిన రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి టౌన్ ఏప్రిల్ 6 ప్రభాతవార్త
రాయచోటి నుండి సుండుపల్లి కి పోయే మార్గంలో గంగోత్రి ఫ్యాక్టరీ దగ్గర రెండు కాలనీలలో ఏప్రిల్ 6 సోమవారం రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇంటింటి కార్యక్రమాన్ని నిర్వహించి కాలనీ ప్రజలకి కూటమి ప్రభుత్వం అందజేసే పలు సంక్షేమ పథకాలు ప్రజలందరికీ తెలియజేశారు, కాలనీ ప్రజలు చెప్పిన పలు రకాల సమస్యలను త్వరలో కూటమి ప్రభుత్వం ద్వారా పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# వెలుగుస్కూల్‌లో అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

**మదనపల్లె, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**

అమ్మచెరువుమిట్ట సమీపంలోని వెలుగు ప్రత్యేక పాఠశాలలో సోమవారం వృద్దులకు, దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కురవంక మాజీ సర్పంచ్ చలపతి, మాజీ సర్పంచ్ పార్వతమ్మ, శశికుమార్, లావణ్యల కుమారుడు సుకృత్ జన్మదినం సందర్భంగా వెలుగు స్కూల్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చలపతి మాటా ్లడుతూ ప్రతి ఏటా వెలుగుస్కూల్‌లో దివ్యాంగులకు, వృద్దులకు అన్నదానం చేయడం జరుగుతుందన్నారు. స్కూల్ నిర్వహణపై ఆయన యాజమాన్యాన్ని అభినందించారు. ఈకార్యక్రమంలో సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనాకుమారి తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

## కలెక్టరేట్ వద్ద బివైఎస్ నాయకులు నిరసనలు



జేసికి ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

**మదనపల్లె, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న తహశీల్దార్ కిషోర్‌కుమార్‌రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని బివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పునిత్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన పిజిఆర్ఎస్‌లో ఆయన బహుజన సేన నాయకులతో కలసి జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మకు తహశీల్దార్ అవినీతిపై ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తహశీల్దార్ కిశోర్‌కుమార్‌రెడ్డిపై వచ్చిన అవినీతి ఆరోపణలపై వచ్చిన ప్రభుత్వం కేవలం బదిలీ చేసి కలెక్టరేట్‌కు అటాచ్ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. తహశీల్దార్‌ను వెంటనే సస్పెండ్ చేసి అవినీతిపై సిబిఐ, సిఐడితో విచారణ జరపించాలన్నారు. లక్షలాది రుపాయల అవినీతికి పాల్పడిన తహశీల్దార్‌పై ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన యువసేన నాయకులు పాల్గొన్నారు.

# సబ్ డివిజన్‌లో 30 పోలీస్ యాక్ట్ అమలు

## అనుమతి లేకుండా సభలు,ర్యాలీలు నిర్వహిస్తే కఠిన చర్యలు

## అదనపు ఎస్పీ ఎం.వెంకటాద్రి

**మదనపల్లె క్రైమ్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త .**



మదనపల్లి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ కై 30 పోలీస్ యాక్ట్ అమలు చేస్తున్నట్లు జిల్లా అదనపు ఎస్పీ (మదనపల్లి ఇంచార్జ్ డీఎస్పీ) ఎం. వెంకటాద్రి తెలిపారు. మదనపల్లె పట్టణం తో పాటు, సబ్ డివిజన్ పరిధిలో వివిధ రాజకీయ పార్టీలు, సంఘాలు చేపట్టే ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, నిరసన కార్యక్ర మాలకు పోలీసుల ముందస్తు అనుమతి ఖచ్చి తంగా ఉండాలని స్పష్టం చేశారు. అనుమతి కోరుతూ కనీసం 48 గంటల ముందే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులో కార్యక్రమం నిర్వహించే రూట్ మ్యాప్, సమయం, తేదీ, ఆర్గనైజర్ల ఐడీ ప్రూఫ్ తో పాటు, హాజరయ్యే జనసమీకరణ వివరాలను తప్పనిసరిగా పొందుపరచాల్సి ఉంటుం దన్నారు. ప్రజా శాంతికి భంగం కలగకుండా, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుం డా ఉండేందుకు ప్రజలు, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు పోలీసు శాఖకు సహకరించాలన్నారు. నిబంధనలు అతిక్రమించి సభలు, సమావేశాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నేడు చౌడేపల్లి నడివీధి గంగజాతర

**చౌడేపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త**



చౌడేపల్లి నడివీధి గంగమ్మ జాతరను ఈనెల 7, 8తేదీల్లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. యేటా ప్రతిష్టాత్మకంగా జరిగే జాతరకు పట్టణంలో పలుచోట్ల గంగమ్మ కటౌట్లు, బజారువీధుల్లో మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీపాలతో అలంకరిస్తున్నారు. కుమ్మరవీధిలో అమ్మవారి ఉత్సవ మూర్తిని తయారు చేసేందుకు ప్రత్యేకించి స్థలాన్ని సిద్ధం చేస్తున్నారు. పట్టణం నుంచి పొరుగు ప్రాంతాలకు వెళ్ళిన వారందరూ చేరుకోవడంతో చౌడేపల్లిలో పండుగ వాతావరణం నెలకొనింది.

**ఈ జాతరతో 75యేళ్ళు :**

చౌడేపల్లి గంగజాతరకు చరిత్రవుంది. ప్రస్తుతం 75వ గంగజాతరను స్థాని కులు జరుపుకొంటున్నారు. 1950లో స్థానికంగావున్న గాజుల దాసప్ప, నున్నా చిన్నవెంకటప్ప, పుంగనూరు మాజీ ఎమ్మెల్యే కె.వి.పతి తండ్రి కడియాల చిన్నరామయ్యలు పెద్దగంగమ్మ జాతరను ప్రారంభించినట్లు గ్రామ పెద్దలు తెలిపారు. 1950-77ల మధ్య వారి ఆధ్వర్యంలో రెండేళ్ళకు మూడేళ్ళకొకసారి మాత్రమే జాతర జరిగేది. 1978లో కె.వి.పతి పుంగనూరు ఎమ్మెల్యే అయిన తర్వాత ఆయనతోపాటు శ్రీరామ్ సుబ్బన్న, తుంగా చంచన్నలు యేటా జాతరను నిర్వహించారు. వారి అనంతరం పిల్లారి, తుంగా, శ్రీరామ్, కడియాల, నున్నావారి వంశీయులు, స్థానికుల సహాయ సహకారాలతో జాతరను వైభవంగా నిర్వహిస్తున్నారు.

# సమాచార హక్కు ఉల్లంఘన పె తాసిల్దారుకు ఫిర్యాదు

**తంబళ్లపల్లె ఏప్రిల్ 6 ప్రభాతవార్త**




తనకు పిత్రార్జితంగా వచ్చి న భూమిని చూపించాలని సమాచార హక్కు చట్టం ద్వా రా వివరాలు అడిగి ఎనిమిది మాసాలు కావచ్చినా పట్టించు కోలేదని మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు సలాది రాజశేఖర్ కోసువారి పల్లి ప్రత్యేక అధికారి తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. గత ఏడాది 2008 2025 తేదీన బి కొత్తకోట మండలంలోని తన పెద్దలకు చెందిన భూములకు చెందిన రికార్డులు, సర్వే నెంబర్లు, అడంగల్ తదితర వివరాలకు సమాచార హక్కు చట్టం ద్వారా సలాది రాజశేఖర్ ఫిర్యాదు చేశాడు. అధికారులు సమాచారం ఇవ్వకపోవడంతో జిల్లా కలెక్టర్ తో పాటు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయగా వెంటనే పరిష్కరించాలని కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేసిన పట్టించుకోకపోవడంతో సోమవారం కోసువారిపల్లె పంచాయతీ ప్రత్యేక అధికారి తాసిల్దారు శ్రీనివాసులకు ఫిర్యాదు చేయగా ఆయన సంబంధిత బి కొత్తకోట తాసిల్దార్ దృష్టికి పంపి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# జిల్లా మహాసభలు విజయవంతం చేయాలి: సిఐటియు పిలుపు

**పీలేరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త**

పీలేరు గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో యూనియన్ అధ్యక్షుడు బీవీ రమణ అధ్యక్షతన సోమవారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రామయ్య పాల్గొని కార్మిక సమస్యలపై కీలకంగా మాట్లాడారు. , పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి రాజీ లేని పోరాటాలు అవసరమని, సిఐటియు ఆధ్వర్యంలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో పారిశుద్ధ కార్మికులు తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో పనిచేస్తూ ప్రాణాలు కోల్పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు రావాల్సిన ప్రాథమిక సౌకర్యాలు, భద్రతా చర్యలు అమలు కావడం లేదని, ముఖ్యంగా పీఎఫ్, ఈఎస్ఐ వంటి సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయడం లేదని ఆరోపించారు. కొన్ని పంచాయతీల్లో కార్మికుల నుండి సంవత్సరాలుగా పీఎఫ్ నిధులు వసూలు చేసి దుర్వినియోగం చేసిన ఘటనలు ఉన్నాయని తెలిపారు. ఈ సమస్యలపై జిల్లా కలెక్టర్, జిల్లా డిపిఓలకు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఎలాంటి పరిష్కారం కనిపించలేదని విమర్శించారు. అధికారులు స్పందించకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే అందరూ ఐక్యంగా నిలబడి చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ నెల 10వ




సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరామయ్య

తేదీన మదనపల్లి ఎన్‌జీఓ కార్యాలయం సమీపంలో జరగనున్న అన్నమయ్య జిల్లా రెండో మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పులి రెడ్డప్ప, పీలేరు యూనియన్ కోశాధికారి బి. నాగార్జున, రమేష్, చిట్టెమ్మ, రాజేశ్వరి, భాస్కర్ ప్రతాప్ రెడ్డి, వైయస్ మస్తాన్, శ్యామల, సరోజ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు. పంచాయతీ కార్మికులు భారీ సంఖ్యలో హాజరై మహాసభలకు మద్దతు తెలిపారు.

# ఎస్సీఎస్టీ కాలనీలలో మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యంపై ఆర్డీవోకు ఫిర్యాదు

**పీలేరు ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**

మండలం లోని ఎస్సీ /ఎస్టీ కాలనీలలో స్మశాన వాటికలలో మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయతీల పాలకవర్గం, అధికార యంత్రాంగంపై చర్యలు తీసుకోవాలని సోమవారం పీలేరు రెవె న్యూ డివిజన్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు ఆర్డీవో అందుబాటు లేకపోవడంతో కార్యాలయ పరిపాలన అధికారి సురేష్ కు పీలేరు మాలమహానాడు మండల యూత్ ప్రెసిడెంట్ జెట్టి దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా పీలేరు గ్రామపంచాయతి స్థానిక లక్ష్మీ పురం ఎస్సీ కాలనీ నందు మౌలిక వసతుల కల్పనలో భాగంగా గత 20 సంవత్సరాల నుండి మురుగు నీటి కాలువ నిర్మాణంలో నిర్లక్ష్యం లక్ష్మీ పురం ఎస్సీ కాలనీలో వందకు పైగా కుటుంబాలు నివసిస్తున్నాయి కానీ వసతుల కల్పనలో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన అక్కడ నివసిస్తున్న ఎస్సీ కుటుంబాల మధ్య శిథిలావస్థకు చేరుకున్న మురుగునీటి కాలువే నిదర్శనమని ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన స్థానిక శాసనసభ్యులు, సర్పంచులు,జడ్పీటీసీలు, ఏనాడూ మౌలిక వసతులపై దృష్టి సారించకపోవడం బాధాకరమని మండల స్థాయి అధికారులకు విన తి పత్రాలు సమర్పించి కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని శిథిలవస్థలో ఉన్న మురుగునీటి కాలు వ నీరు ఇండ్లలోకి రావడం అక్కడ పేరుకుపోయిన చెత్తాచెదారాల వల్ల ఆ కుటుంబాలు రోగాల బారిన పడుతున్నా మురుగునీటి కాలువ వెంబడి పిచ్చి మొక్కలు పెరగడంతో విష పురుగులు కూడా సంచరిస్తున్నాయని ఇలాంటి దుర్భర పరిస్థితుల మధ్య ఆ కుటుంబాలు నివసిస్తూ కాలం వెళ్లదీ స్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం ఇటు ప్రజా ప్రతినిధులు మౌలిక వస తుల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. మండలంలో 15 గ్రామ



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

పంచాయతీలలో రెవెన్యూ శాఖ రికార్డుల ప్రకారం గూడరేపల్లి ఎస్సీ కాలనీ, అగ్రహారం ఎనమలవారిపల్లి, రేగల్లు ఒంటేరువాండ్లపల్లి ఎస్సీ కాలనీ, కురవపల్లి ఎస్సీ కాలనీ, దొడ్డిపల్లి, జాండ్ల, తలపుల గ్రామం ముంతావాండ్లపల్లి ఎస్సీ కాలనీ, చల్లావాండ్లపల్లి ఎస్సీ కాలనీ, మల్లేశ్వరపురం ఎస్సీ కాలనీ,లకు అధికారికంగా స్మశాన వాటికలు కలవు కానీ పై స్మశాన వాటికల నందు కనీస మౌలిక వసతుల కల్పనలో కూడా నిర్లక్ష్యం వహిస్తూనే ఉన్నారు మిగిలిన గ్రామ పంచాయతీలలోని ఎస్సీ/ఎస్టీ గ్రామాలకు స్మశాన వాటికలకు స్థలం కేటాయించి మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై శాఖపరమైన చర్యలకు ఆదేశాలు జారీ చేస్తూ తగు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఎస్సీ/ఎస్టీ గ్రామాల ప్రజలతో కలసి భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో మాలమహానాడు మండల ప్రచార కార్యదర్శి తుమ్మల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కలికిరి పెద్దచెరువు ఫీడర్ ఛానెల్ పునరుద్దరణ పనులు ప్రారంభించిన స్పెషల్ ఆఫీసర్ సూర్యనారాయణరెడ్డి

**కలికిరి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:**

కలికిరి పట్టణంలోని కె.రెడ్డివారిపలిల గ్రామం జడావాండ్లపల్లి సమీపంలో ఇరిగేషన్ డీఈ గోపీకృష్ణ, ఏఈ శ్రీనివాసులు ఆధ్వర్యంలో చేపట్టిన కలికిరి పెద్ద చెరువు ఫీడర్ ఛానెల్ పునరుద్దరణ పనులను ముఖ్య అతిథులుగా హాజరైన పీలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఎంవీ సూర్యనారాయణరెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు జి.రత్నశేఖర్‌రెడ్డి సోమవారం ఉదయం ప్రారంభించారు. అనంతపురం జిల్లా యాడికి మండలంలో సీఎం చంద్రబాబునాయుడు ఫీడర్ ఛానల్ పునరుద్దరణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ వీఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నీటి బొట్టు ఒడిసి పట్టుకు నేందుకు నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత అనే కార్యక్రమంతో పీలేరు ఎనియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీరు చేరే ప్రధాన కాలువల్లో పూడికతీత పనులు చేపట్టి వంద రోజుల్లో పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే కలికిరి పెద్ద చెరువు ఫీడర్ ఛానల్ పునరుద్దరణ పనులను చేపట్టినట్లు తెలిపారు. ఇరిగేషన్ ఇన్‌ఛార్జి డీఈ గోపీకృష్ణ, ఏఈ శ్రీనివాసులు మాట్లాడుతూ సాగునీటి వనరుల సంరక్షణ మన అందరి బాధ్యత అని రైతులు మరియు గ్రామ ప్రజలు మీ ప్రాంతాల్లో జరిగే ఫీడర్ ఛానల్ పునరుద్దరణ పనులకు సహకరించాలని



కోరారు. ఈ కార్యక్రమంలో కలికిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాలతి, మాజీ ఎంపీపీ నాగభూషణ్‌రెడ్డి, ఎంపీడీవో భానుమూర్తిరావు, ఏపీవో మంజుల, తెదేపా మండల అధ్యక్షులు కేఎస్ షాబుద్దీన్, మాజీ అధ్యక్షులు నిజాముద్దీన్, ఉపాధ్యక్షులు రెడ్డప్పరెడ్డి, నాయకులు రాజారెడ్డి, వెంకట నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా 100 సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి

**లక్కిరెడ్డిపల్లి మార్చి 6 ప్రభాత వార్త**

లక్కిరెడ్డిపల్లి మండల వ్యాప్తంగా 100 సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేస్తున్నామని ఎస్సై గోల్కొండ శోభ అన్నారు .సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల వ్యాప్తంగా నేషనల్ హైవే రోడ్డుకు సమీపంలో ఉన్న గ్రామాలు అలాగే సమాచాత్మకమైన గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు దాతలు, ప్రజా ప్రతినిధులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు టిడిపి సీనియర్ నాయకుడు మాజీ డిసిసిబి డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి రూ 30 వేల రూపాయల విలువగల సోలార్ అనుసంధానంతో కలిసి ఉన్న సీసీ కెమెరాలు అందిస్తామన్నారు అంతే కాకుండా లక్కిరెడ్డిపల్లి మూడు రోడ్ల కూడలిలో కెమెరాలు ఏర్పాటు చేయిస్తామని సుబ్బారెడ్డి ఎస్ఐకి తెలిపారు కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కొండూరు వెంకటరామరాజు



బీసీ సంఘం నాయకుడు విజయభాస్కర్ గురుమూర్తి రవి ఆచారి బడుగు వాసుదేవుడు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులలో సృజనాత్మకతను వెలుగు తీసేందుకే అటల్ టింకరింగ్ ల్యాబ్



సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్పి షర్ఫుద్దీన్

**లక్కిరెడ్డిపల్లి మార్చి 6 ప్రభాతవార్త**

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలుగు తీసేందుకే ప్రతి ఏపీ మోడల్ స్కూల్ లో అటల్ టింకరింగ్ ల్యాబ్ ను బి ప్రభుత్వ ఏర్పాటు చేసిందని డిఆర్పి షర్ఫుద్దీన్ పేర్కొన్నారు సోమవారం లక్కిరెడ్డిపల్లి ఏపీ మోడల్ స్కూల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్ మూడు రోజులు పాటు బూట్ క్యాంపు విద్యార్థులచే నిర్వహిస్తున్న క్యాంపును పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెన్సార్ మిషన్ ల్యాబ్ డోర్ బ్యాటరీ జంపర్ వైర్ రాకెట్స్ రోబో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా కాలుష్య నివారణ వంటి యంత్రాలపై విద్యార్థులు చేస్తున్న ప్రాజెక్టులపై అవగాహన కల్పించారు ప్రతి విద్యార్థి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం లో మంచి శాస్త్రవేత్తలుగా వెతికి మంచి భవిష్యత్తు లో ఉండాలని ఆయన విద్యార్థులు సూచించారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాజకుమార్ షేక్ షరీఫ్ అధ్యాపకులు రాజశేఖర్ నాగయ్య శివశంకర్ రెడ్డి, డి.రాజశేఖర్, నరేష్ బాబు, రామ్మోహన్ నాయక్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగల సీతారాముల కళ్యాణం

**సంబేపల్లి ఏప్రిల్ 6 ప్రభాతవార్త**



సంబేపల్లి మండల కేంద్రం లోని ఇందిరానగర్ కాలనీలో సీతారామ కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. సీతారామ ఉత్సవ విగ్రహాలను అర్చకులు సర్వాంగ సుందరంగా అలం కరించి కళ్యాణ క్రతువును పూర్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని భక్తులు ఆశాంతం తిలకించి పులకితులయ్యారు. అనంతరం అన్నప్రసాద వితరణ గావించారు. సాయంత్రం ఉత్సవమూర్తులను చాందిని బండిలో అంగరంగ వైభవంగా ఆనందోత్సాహాల మధ్య యువకులు ఊరేగింపు నిర్వహించారు. వడపప్పు పానకం పంపిణీ చేశారు.

# నల్ల గంగమ్మ ఆలయ హుండీ లెక్కింపు

**సంబేపల్లి ఏప్రిల్ 6 ప్రభాతవార్త**

శ్రీ దేవరాయ నల్ల గంగమ్మ ఆలయ హుండీ లెక్కింపును కార్య నిర్వాహాధికారి శివయ్య సూపర్వైజర్ డివి రమణారెడ్డి ఛైర్మన్ కూనాసి సుబ్బరాజు యాదవ్ కమిటీ సభ్యుల సమక్షంలో లెక్కించారు. సోమ వారం జరిగిన హుండీ లెక్కింపులో 487101 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. 20 మే 2025 నుండి 6 ఏప్రిల్ 2026వ తేదీ వరకు హుండీ ద్వారా 487101 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. హుండీ లెక్కింపును బ్యాంకు సిబ్బంది పోలీసులు అధికారుల పర్యవేక్షణలో నిర్వహించారు. వచ్చిన ఆదాయాన్ని బ్యాంకులో జమ చేసినట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రమణ, ఆంజనేయులు, భాస్కర, వేముల దిలీప్,రెడ్డిశ్వర్, కూనసి హరి ప్రసాద్ యాదవ్, రెడ్డి గణేష్, మణిదీప్, వెంకటరమణ ఆలయ అర్చకులు అరుణాచలం ఎన్ వేణుగోపాల్ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు అధికారులు బంగారం మాయం చేశారంటూ ఎస్పీకి ఫిర్యాదు

**మదనపల్లె క్రైమ్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త**



బ్యాంకు అధికారులు తన కన్న కొడు కుతో కుమ్మకై, తన పేరుపై బ్యాంకులో తన ఖా పెట్టిన బంగారాన్ని మాయం చేసి, తన ను ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ బాధితురాలు రాజేశ్వరి, మరో కుమారుడు విజయ్‌తో కలిసి సోమవారం పిజిఆర్ఎస్ లో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లికి ఫిర్యాదు చేసింది. వివరాలు. పట్టణంలోని నీరు గట్టు వారి పల్లె చౌడేశ్వరి నగర్ రెండవ వీధికి చెం దిన జింక వెంకటరమణ, రాజేశ్వరి దంప తులకు కుమారులు భావనారాయణ, విజ య్, మరో కుమార్తె ఉంది. రాజేశ్వరి తన పేరుపై పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్లో ఉన్న సిటీ యూనియన్ బ్యాంక్‌లో 2024 ఆగస్టు 30న ఒక విడతలో లక్ష రూపా యలకు 22.7 గ్రాములు, మరో విడతలో రూ.92వేలుకు 21.8 గ్రాములు బంగా రం ఆభరణాలు మొత్తంగా 44.5 గ్రాముల బంగారాన్ని తనఖా పెట్టింది. అయితే ఇంటి నుంచి వెళ్లిపోయిన రాజేశ్వరి పెద్ద కొడుకు భావనారాయణ సిటీ యూనియన్ బ్యాంక్ అధికారులతో ఉన్న సన్నిహిత సంబంధాలను ఉపయోగించుకుని, తన తల్లికి అనారోగ్యంగా ఉందని చెప్పి, సంతకం ఫోర్జరీ చేసి, 44.5 గ్రాముల బంగారు ఆభరణాలను ఆమెకు తెలియకుండా ఆగస్ట్ నెల 2025 న బ్యాంకు నుంచి విడుదల చేసి తీసుకొని వెళ్ళాడు. బంగారు ఆభరణాలకు సంబంధించి రుణాల చెల్లింపుకై బ్యాంకు నుంచి నోటీసులు రాకపోవడంతో అనుమానం వచ్చి బ్యాంకుకు వెళ్లి విచా రించగా, బంగారు ఆభరణాలు భావనారాయణ తీసుకువెళ్లినట్లుగా బ్యాంకు అధికా రులు ధ్రువపత్రాలను అందించారు. అయితే రాజేశ్వరి తనకు ఎటువంటి అనారోగ్యం లేదని, తనకు తెలియకుండా, తనను సంప్రదించకుండా తన పేరుపై ఉన్న బంగారు ఆభరణాలను ఇతరులకు ఎలా ఇస్తారంటూ బ్యాంకు అధికారులను ప్రశ్నించింది. పై అధికారులకు రాతపూర్వకంగాను, మెయిల్ ద్వారా ఫిర్యాదు చేసింది.తన నగలు తిరిగి అప్పగించాల్సిందిగా బ్యాంకు అధికారులను పలుమార్లు అడిగినా, వారు స్పం దించకపోగా, మీకు ఇష్టం వచ్చినట్లు చేసుకోండి, మరోసారి బ్యాంకు వద్దకు వస్తే పోలీసులకు ఫిర్యాదు చేస్తామంటూ బెదిరిస్తున్నారని వాపోయింది.బ్యాంకు అధి కారులు తన పెద్ద కుమారుడుతో కుమ్మకై నగలు మాయం చేశారంటూ ఆరోపిం చింది. బ్యాంకు అధికారులను విచారించి తన నగలు అప్పగించాల్సిందిగా ఎస్పీకి విన్నవించింది.

# వేసవికాలం దృష్టిలో ఉంచుకుని గ్రామీణ ప్రాంతాల్లో పశుగ్రాసం పంపిణీ చేయాలి

## సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రామానాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**పీలేరు ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ప్రజల ప్రాథమిక అవసరాలను పూర్తిగా విస్మరించిందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు తీవ్రంగా ఖండించారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో సీపీఐ నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ పెద్ద పెద్ద ప్రాజెక్టులు, ప్రకటనలు చేస్తూ ప్రజలను మోసం చేసే పాలన కొనసాగుతుండగా, పీలేరు వంటి ప్రాంతాల్లో నీటి సమస్యలు ఇంకా పరిష్కారం కాని దుస్థితి కొనసాగుతోందని విమర్శించారు. పీలేరు అడవి పిల్లి రిజర్వాయర్‌ను హంద్రీ-నీవా నీటితో నింపడంలో ప్రభుత్వం విఫలమైందని, ఇది రైతులపై, గ్రామీణ ప్రజలపై నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.వేసవికాలం వస్తుందని తెలిసినా పశుగ్రాసం నిల్వలు ఏర్పాటు చేయక పోవడం, పశుసంవర్ధక రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడమేనని మండిపడ్డారు. రైతులు టమోటా పంటపై ఆధారపడి తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారని ,ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితమైందని, టమోటా ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయకుండా రైతులను మధ్యవర్తుల దయాధీనంగా వదిలేసిందని ఆరోపించారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం కొనసాగితే సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు, ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని రామానాయుడు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, పీలేరు నియోజకవర్గ టి.ఎల్ వెంకటేష్,సహాయ కార్యదర్శి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవం



**రామసముద్రం ఏప్రిల్ 6 ప్రభాతవార్త**

భారతీయ జనతాపార్టీ 47 వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం మండల కేంద్రం లో అంబేద్కర్ సర్కిల్ బిజెపి పార్టీ అధ్యక్షులు ఇంజం ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు బిజెపి జెం డాను ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయ కులు మాట్లాడుతూ దేశ చరిత్రలో నే బిజెపి పార్టీ పరిపాలన విధానాన్ని మార్పులు చేస్తూ దేశాభివృద్ధికి నిరంతరం పనిచేస్తుందని. ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నో అబి వృద్ధిపథకాలు అందిస్తున్నారని, దేశ రక్షణకోసం నిరంతరం కష్టపడుతున్నారన్నారు. ఈ వేడుకలో పాల్గొన్నా.ఇంజం ఆనంద్ కుమార్, బిజెపి కృష్ణమూర్తి, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ చంద్రారెడ్డి, వెంకటేష్ బాబు,బిజెపి శ్రీనివాసులు, రాజేంద్ర వెంకటేష్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరణ



**లక్కిరెడ్డిపల్లి మార్చి 6 ప్రభాతవార్త**

ఏప్రిల్ నెల 2 తేదీ న గ్రామ సర్పంచ్ల పరిపాలన మోయడంతో 2 తేదీ నుంచి గ్రామపంచాయతీలకు స్పెషలాఫీసర్లను నియమించారు సోమవారం 16 గ్రామపం చాయతీలకు సోషల్ ఆఫీసర్లు బాధ్యతలు చేపట్టారు కార్యక్రమంలో ఎంపీడీవో రెడ్డయ్య అన్ని గ్రామ స్పెషలాఫీసులకు పదేశాలు జారీ చేశారు రికార్డులు స్వాధీనం చేసుకున్నారు ఎంపీడీవో రెడ్డయ్య అన్ని పంచాయతీలను పరిశీలించి మంచి సుపరి పాలన ప్రజలకు అందించాలని స్పెషల్ ఆఫీసర్లకు ఆదేశించారు వేసవి రిత్యా గ్రామాల్లో ఎలాంటి త్రాగునీరు సమస్య తలెత్తకుండా చూడాలన్నారు మంచి నీటి పథకం బోర్లు మరమ్మతులు లేకుండా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో సోషల్ ఆఫీసర్లు వెంకటసుబ్బారెడ్డి రజనీష్ రెడ్డి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

